www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 8 నవంబర్ 2023 పేజీలు : 10



2లో..

## ప్రజలు పార్టీల వైఖరిని..

# అర్థం చేసుకొని ఓటేయండి

పెద్దపల్లి ప్రతినిధి / అక్షరం న్యూస్

- ప్రజాస్వామ్యంలో ప్రజలకు వజ్రాయుధం ఓటు
- 50 ఏళ్లలో తెలంగాణను ముంచిందే కాంగ్రెస్
- కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ధరణిని రద్దు చేస్తామంటున్నారు
- ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారులరాజ్యం
- తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి చేశాము
- మనది పరిణితి చెందిన దేశం కాదు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయి
- పెద్దపెల్లిలో దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి గెలిపిస్తే పెద్దపెల్లిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

*ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని పార్టీల వైఖరిని గుర్తించి ఓటర్లు తమ ఓటును వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు.* ఓటరు ఓటు వేసిన తర్వాత ఐదేళ్లపాటు ఓటు వేసిన నాయకుల పాలన అనుభవించాల్సి ఉంటుందని గతంలో ఉన్న పాలన ఇప్పుడున్న పాలన ఏంటని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. గత 50 ఏళ్ల కాలంలో తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదేళ్ల కాలంలో మనం ప్రవేశపెట్టుకున్న సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని మంథని, పెద్దపెల్లి నియోజకవర్ వర్గాల్లో అభ్యర్థుల ప్రచారంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభల్లో ప్రసంగించారు. సాయంత్రం ఐదు గంటలకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీ ఆవరణంలో టిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. మన దేశం ఇంకా పరిణితి చెందలేదని పరిణితి చెందిన దేశాలన్నీ ఇప్పటికే అభివృద్ధి చెందాయని తెలిపారు. పరనితి చెందని కారణంగా మన దేశం ఇంకా వెనుకబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో గత 70 ఏళ్ల కాలంలో 50 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నదని కాంగ్రెస్ విధానాల కారణంగా దేశం వెనుకబడిపోయిందని అన్నారు.

## కేసీఆర్ రాకముందే ఇంటి ముఖం పట్టిన జనాలు

- మధ్యాహ్నం 3 గంటలకు సభ... సాయంత్రం 5 గంటలకు వచ్చిన కేసీఆర్
- ఓపిక నశించి ఇంటి దారి...



2లో

పెద్దపల్లి ప్రతినిధి /అక్షరం న్యూస్: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలో నుండి భారీ సంఖ్యలో జనాలను తరలించారు. మధ్యాహ్నం మూడు గంటలకు సభ జరగాల్సి ఉండగా ముఖ్యమంత్రి కేసీఆర్ సాయంత్రం ఐదు గంటలకు సభా వేదికకు చేరుకున్నారు. అయితే అప్పటివరకు ఓపిక లేని జనాలు ముఖ్యమంత్రి కేసీఆర్ రాకముందే ఇంటి దారి పట్టడం విశేషం.

## నామినేషన్ ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

- వేలాది ప్రజలు తరలివచ్చి ఆశీర్వదించండి
- రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ అక్షరం న్యూస్:** స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు నామినేషన్ ఆశీర్వాద సభకు నియోజకవర్గపు ప్రజలంతా తరలి వచ్చి.. సభను విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు. 2018లో మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని, ఉపాధి అవకాశాలకు కృషి చేశానని అన్నారు. అదేవిధంగా మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్, కోర్టు భవన సదుపాయం లాంటి శాశ్వత మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు.



2లో..

## సి-విజల్ యాప్‌పై విస్తృతంగా ప్రచారం కల్పించాలి

- ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధుల నిర్వహణ: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- ఈవిఎం యంత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలి
- ఓటరు స్లిప్పుల పంపిణీ పై జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలి
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



**పెద్దపల్లి ప్రతినిధి/అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మిగతా2 లో..



## హత్య కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్..

వివరాలు వెల్లడించిన సిఐ ఉపేందర్

5లో..

# ప్రజలు పార్టీల వైఖరిని అర్థం చేసుకొని ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

**తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీ..**

ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ ప్రాంతాన్ని ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. దాని కారణంగానే తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమం వచ్చినయని తెలంగాణ మలిదశ ఉద్యమంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో చావు నోరులోకి వెళ్లి గట్టిగా కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కారణంగానే తెలంగాణలో టిఆర్ఎస్ అధికారంలో వచ్చిన కారణంగానే ఈ పది ఏళ్ల కాలంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 50 ఏళ్ల కాలంలో ఎప్పుడూ కూడా ప్రజల సంక్షేమ పథకాలు అభివృద్ధి కోసం పనులు చేయలేదని విమర్శించాడు.

**తెలంగాణ ఏర్పాటు తర్వాతే అభివృద్ధి..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల ఉత్పవిద్యుత్ను సరఫరా చేస్తున్నామన్నారు. అదేవిధంగా దేశంలోనే ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం రైతు బంధం పథకం ప్రవేశపెట్టి పెట్టుబడి డబ్బులు ఇస్తున్నామని రైతులకు రైతు బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నమని తెలిపారు. దీంతో పాటు రైతుల భూములు రైతులకే చెందాలని ఎవరికి హక్కు లేకుండా ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి మండలాలలోనే రిజిస్ట్రేషన్లు పట్టాలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. అదే విధంగా దేశంలో 70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితుల కోసం ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదని దేశంలో దళితులకు మొట్టమొదటిసారిగా దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమని అది టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమైందని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. మూడోసారి కూడా టిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని అందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారని తెలిపారు.

ప్రజాసమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు వస్తున్నారన్నారు.

**ధరణి పోర్టల్ రద్దు చేస్తే దళారుల రాజ్యం వస్తుంది**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చెబుతున్నారని అన్నారు. ధరణి గనుక రద్దు అయితే రాష్ట్రంలో మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24 గంటల ఉచిత కరెంటు రైతులకు రైతుబంధు పథకం దళితులకు దళిత బంధు పథకం ధరణి వంటి పథకాలన్నీ రద్దయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న విధంగా దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు ప్రవేశపెట్టిన అని తెలిపారు. అటువంటి పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను కాంగ్రెస్ నుండి వెళ్లగొట్టి పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించిందే కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వజ్రాయుధం లాంటిది ఓటు అని అన్నారు. అటువంటి ఓటును జాగ్రత్తగా ఆలోచించి వేయాలని తెలిపారు. ప్రజల తల రాతను, భవిష్యత్తును మార్చేది ఓటు అని అన్నారు. అటువంటి ఓటును నాయకులకు వ్యక్తులకు అభ్యర్థులకు వేస్తే సరిపోదని ఒక అభ్యర్థి వెనకాల ఏ పార్టీ ఉన్నదో ఆ పార్టీ యొక్క ఆలోచన సరళి పార్టీ వైఖరిని తెలుసుకోవాలని తెలిపారు. మన పిల్లల భవిష్యత్తు మన తలరాతను మార్చే మంచి పార్టీకి ఓటు వేయాలని తెలిపారు. అటువంటి తెలంగాణ ప్రజల భవిష్యత్తు తలరాత్తలను మార్చే పార్టీ బిఆర్ఎస్ అని మూడోసారి కూడా అధికారం ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్ రెడ్డి చాలా మంచి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ కూడా తన నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు గురించి నా దగ్గరికి వస్తారు తప్ప వ్యక్తిగత పనుల కోసం ఎప్పుడు రాలేదని తెలిపారు. అటువంటి వ్యక్తిని మూడోసారి కూడా లక్ష మెజార్టీతో గెలిపిస్తే దాసరి మనోహర్ రెడ్డి కోరిన అన్ని రకాల పనులను అధికారంలోకి వచ్చిన తర్వాత చేతిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సభలో శాసనమండలి చీఫ్ విఫ్ భాను ప్రసాద్ రావు పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే కో రుకంటి చందర్, విప్ బాల్క సుమన్, ఎమ్మెల్ ఎమ్మెల్సీ చారి. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ రవీందర్ సింగ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి నియోజకవర్గంలోని ఎంపీపీలు జడ్పిటిసిలు మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.



# కేసీఆర్ రాకముందే ఇంటి ముఖం పట్టిన జనాలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం మూడు గంటలకు కెసిఆర్ సభ ఉండగా మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో సభకు జనాలు రావడం ప్రారంభమైంది. మధ్యాహ్నం మూడు గంటలకు సభా ప్రాంగణం నిండకపగా, సాయంత్రం నాలుగు గంటలకు కళాశాల మైదానం చుట్టుపక్కల రోడ్లన్నీ జనాలతో నిండిపోయాయి. కెసిఆర్ రావడానికి అరగంట ముందు వచ్చిన జనాలు ఇంటిదారి పట్టారు.సీఎం కేసీఆర్ రాకముందు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నిస్తే మధ్యాహ్నం ఎప్పుడు వచ్చాం ఇంకా సార్ రాలేదు ఇంటికెళ్లాలి కదా అని ఎదురు ప్రశ్న వేశారు. మరోవైపు సీఎం కేసీఆర్ ప్రసంగం జనాలను ఆకట్టుకోలేదు. ఆయన రెగ్యులర్ ప్రసంగానికి విరుద్ధంగా ప్రసంగం సాగింది. దీంతో సీఎం మాట్లాడుతుండగానే సభా ప్రాంగణంలో కుర్చీలు ఖాళీ కావడం గమనార్హం.ముందే వెళ్లిన హెలికాప్టర్.. రోడ్డు మార్గంలో కెసిఆర్.. పెద్దపల్లి సభా ప్రాంగణానికి కెసిఆర్ సాయంత్రం ఐదు గంటలకు చేరుకున్నారు. వచ్చిన టైం కు సభకు వచ్చిన జనాలను చూసి ముగ్ధుడైన సీఎం కేసీఆర్ చాలా సేపు మాట్లాడాలని నిర్ణయించుకున్నరు. అప్పటికే సమయం దాటుకుంటూ హెలికాప్టర్ ను పంపి రోడ్డు మార్గంలో వెళ్లడానికి సిద్ధపడ్డారు. 30 నిమిషాలకు పైగా కెసిఆర్ ప్రసంగించినప్పటికీ జనాలను పూర్తిస్థాయిలో ఆకట్టుకోలేకపోయారు. దీంతో సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగానే జనాలు లేచి వెళ్లడం గమనార్హం.అయితే వచ్చిన జనాలకు 200 రూపాయలు చెల్లించినట్టు బాహటంగా చెప్పుకోవడం విశేషం.



## నామినేషన్ ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కరోనాతో రెండు సంవత్సరాలు వృధాగా గడిచాయని.. మిగిలిన పదవి కాలంలో పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించానని ఆయన అన్నారు. జిల్లా కేంద్రం కాకపోయినా ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆశీస్సులతో రామగుండంలో మెడికల్ కళాశాల మంజూరు చేయించానని తెలిపారు. 50 సంవత్సరాలుగా హక్కు లేకుండా ఉన్న అంతర్గాం మండలం పెద్దంపేట్ రాయదండి గ్రామాల రైతులకు కుర్జు కమ్మీల భూములకు పట్టాలు ఇప్పించామని అదేవిధంగా దశబ్ద కాలంగా నిర్మాణానికి నోచుకోని బసంత్ నగర్ డేంజర్ జోన్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ అటవీ శాఖ అనుమతులు ఉండి నిర్మాణాన్ని ప్రారంభించాను. సింగరేణి, ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి జీవో నెంబర్ 58, 59, 76 ద్వారా పట్టాలు ఇప్పించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తన సతీమణి విజయమ్మ పేరిట ఏర్పాటుచేసిన విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం శిక్షణను ఇప్పించానని ఆయన అన్నారు. శిక్షణ పొందిన వారికి జిల్లా ఎస్సీ కార్పొరేషన్, ఎన్టిపిసి సిఎస్ఆర్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లను అందజేశానని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైన 8వ కాలనీ, లింగాపూర్ గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలో కొనసాగేలా చేశాను. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ పరంగా 8వకాలనీ, పోతన కాలనీ మధ్య బ్రిడ్జిని ఏర్పాటు చేసి, ప్రధాన రహదారులను అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో పునర్ నిర్మించానని ఆయన తెలిపారు. యువతులకు ఉద్యోగ ఉపాధి కల్పన కోసం గోదావరిఖనిలో ఐటీ పార్కు,అంతర్గంలో ఇండస్ట్రియల్ పార్కులకు రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ గారితో శంకుస్థాపన చేయించామన్నారు. ముంపు ప్రాంతాల రక్షణ కోసం గోదావరి నదికి కరకట్ట నిర్మాణం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, సింగరేణి అనుబంధ మైనింగ్ పాలిటెక్నిక్, మహిళా పోలీస్ స్టేషన్ తదితర అభివృద్ధి పనులను చేయాల్సి ఉంది. అందుకోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఈనెల 9వ తేదీన స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటుచేసిన నామినేషన్ ఆశీర్వాద సభకు నియోజకవర్గపు ప్రజలందరూ తరలివచ్చి నన్ను ఆశీర్వదించాలని.. బీఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించి, మీకు సేవ చేసే అదృష్టాన్ని మరల కలిగించాలని ఎమ్మెల్యే కోరారు.

## సి -విజల్ యాప్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ,లి నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించిసమావేశాలు,సభలుర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని , ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు.

గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అందించే దరఖాస్తులలో అధికంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తిరస్కరణ చేయడం జరిగిందని, వీటిలో అత్యధికంగా సింగరేణి సంస్థ ఆవరణలో (గేట్ మీటింగ్) ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, రాజకీయ పార్టీల, అభ్యర్థులు ఒకే సమావేశానికి పలుమార్లు దరఖాస్తు చేయడంతో మిగిలిన దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు రాజకీయ పార్టీలకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల వజ్రం 2024' కీర్తి పురస్కారాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 7/అక్షరం న్యూస్:**వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన సింగరేణి ప్రాంత కళాకారులకు 2024 జనవరిలో గోదావరిఖని వేదికగా తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్మిక కళోత్సవంలో అందించనున్న 'నల్ల వజ్రం-2024' కీర్తి పురస్కారాల పోస్టర్ ను బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్,మాజీ ఎమ్మెల్సీ,నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు తో కలిసి ఆదివారం రాత్రి ఆవిష్కరించారు.స్థానిక అడ్డగుంటపల్లిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన రామగుండం కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వారితోపాటు తారా ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు సంకె రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిటి స్వామి, పిఎస్ అమరేందర్,తానిపర్తి గోపాలరావు,వంగ శ్రీనివాస్ గౌడ్,నారాయణదాసు మారుతి,ముప్పిడి సత్యప్రసాద్,కళా సంస్థల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా,సోగాల వెంకటి,కుమార్ పటేల్,కుమార్ యాదవ్,సర్వేష్,సందీప్,గాజుల రమేష్,విజయ్, గురుమూర్తి,కోమలత,వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ సూపర్వైజర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఆర్జి-3, ఏ పి ఏ మైనింగ్ స్టాప్

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్:** మందమర్రి కే కే ఓసి లో సింగరేణి మైనింగ్ సూపర్వైజర్ సత్యనారాయణ పై దాడి చేసిన ర్ వి ర్ ఆఫ్ లోడింగ్ కంపెనీ దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండించిన ఆర్జి-3, ఏ పి ఏ మైనింగ్ స్టాప్. ఈ సందర్భంగా మంగళవారం పత్రిక పకడంలో సింగరేణి మైనింగ్ స్టాఫ్ కో కన్వీనర్ నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ సత్యనారాయణ అనే సూపర్వైజర్ మీద దాడి నీ ముక్త కంఠంతో ఖండిస్తున్నాం, రక్షణ మరియు ఉత్పత్తే ధ్యేయంగా పని చేస్తున్న సూపర్వైజర్ మీద విచక్షణ రహిత దాడులను క్షేమించేదే లేదు, మన సంస్థ ఆఫ్ లోడింగ్ కంపెనీ లకు మంచి ఉద్దేశ్యం తో ఉపాధి అవకాశాలు కలిపిస్తుంటే, మన సంస్థ ఉద్యోగుల మీదనే దాడి చేయడం ఇది సరైన పరిణామం కాదని, తక్షణమే ఆ కంపెనీ మీద చర్యలు తీసుకోవాలని మన సంస్థ యాజమాన్యం కు విజ్ఞప్తి చేస్తున్నావని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జి 3 ఏరియా ప్రెసిడెంట్ కాసిపేట వెంకట స్వామి, బత్తుల రమేష్, చిప్ప శ్రీనివాస్, పోతరాజు రాజు, సాదిక్, రౌతు రమేష్, జనార్ధన్, దేవేందర్, వంశీ, సత్తి రాజు, రాంచందర్, భూపాల్ రెడ్డి, కోమురి రెడ్డి, రాఘవ, రమణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోతుకురి సాంబయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా మంథని కేంద్రంలో మంగళవారం నిర్వ హించిన సీఎం కేసీఆర్ సభకు రామగిరి మండలం నుంచి వేలాదిమంది నేతలు కార్యకర్తలుఅభిమానులు తగిలి వెళ్లారు. బి ర్ స్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు రామగిరి మండలం నాగేపల్లి గ్రామం నుంచి గ్రామ సర్పంచ్ కొండవేనా ఓదులు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 500 బైకులు, ఆటోలు ట్రాలీలలో తరలి వెళ్లారు.. సీఎం కేసీఆర్ ప్రసంగంలో మంథని గురించి మాట్లాడడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ జై బి ఆర్ఎస్%ా%జైజై కేసీఆర్.. జై పుట్ట మధు అంటూ నినాదాలు చేస్తూ అభిమానాన్ని చాటారు.

# రామగుండం నియోజకవర్గంలోని చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలు తనిఖీ..

- ప్రచార వాహనాల తనిఖీ మరియు సూచనలు.
- రామగుండం నియోజకవర్గ అసిస్టెంట్ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ -07/అక్షరం న్యూస్:** రామగుండం,ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియోజకవర్గ పరిధిలోని టోల్ ప్లాజా బసంత్ నగర్ చెక్ పోస్టు,రామగుండం మసీద్ చౌరస్తా వద్ద అసిస్టెంట్ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్,గంగానగర్ చెక్ పోస్ట్, ప్రాంతాల్లో ఎఫ్.ఎస్.టి. టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా అభ్యర్థుల ప్రచార వాహనాలకు సంబంధించి వాహన అనుమతులు,సౌండ్ మైక్ సెట్ అనుమతులు పరిశీలించి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా అనుమతిపత్రంలను కనిపించే విధంగా వాహనాలపై డిస్ప్లే చేయబడాలని సూచించారు. అభ్యర్థుల కరపత్రాలకు సంబంధించి వాటిపై ప్రింటింగ్ ప్రెస్ అడ్రస్, ప్రింటింగ్ చేయించిన వారి పేరు, ప్రింటింగ్ చేయబడిన కరపత్రముల సంఖ్యకు సంబంధించిన వివరాలు అయా కరపత్రములపై ముద్రించాలని, పలు సూచనలు కూడా చేయడం జరిగింది. అభ్యర్థుల ప్రచార వాహనాలు,కరపత్రములు,ఇతర ప్రచారాలకు సంబంధించిన అన్ని వ్యయ వివరాలను సహాయ వ్యయ పరిశీలన అధికారి పరిశీలించి అభ్యర్థుల వ్యయ పట్టికలో ప్రతిరోజు ఎంట్రీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికల కోడ్ నియమాలను అనుసరించి రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎఫ్.ఎస్.టి. టీమ్ లు 9, ఎస్.ఎస్.టి. టీమ్ లు 9,వి.ఎస్.టి 2 అందుబాటులో ఉండి అన్ని ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గం ఎన్నికల నియమాలను అనుసరించి అధికారులకు సహకరించవలసిందిగా,అదేవిధంగా ఎన్నికల నియమాలను ఉల్లంగించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగిందని జిల్లా అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ(ఐ.ఏ.ఎస్.) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# డాక్టర్ సురేంద్ర నెహ్రూ హాస్పిటల్‌లో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం

- షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందుల పంపిణీ.
- ప్రతి మంగళవారం ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం డాక్టర్ సురేంద్ర నెహ్రూ.






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 7/అక్షరం న్యూస్:** క్విట్ ఇండియా డయాబెటిస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోదావరిఖని మార్కండేయ కాలనీ రాజేష్ థియేటర్ సమీపంలోని డాక్టర్ సురేంద్ర నెహ్రూ హాస్పిటల్ లో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్ర నెహ్రూ మాట్లాడుతూ షుగర్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం కోసం ప్రతి మంగళవారం సురేంద్ర నెహ్రూ హాస్పిటల్ లో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూ షుగర్ పరీక్షలు చేస్తూ మందులు పంపిణీ చేస్తున్నామని క్విట్ ఇండియా డయాబెటిస్ నినాదంతో తాము ప్రజలకు షుగర్ వ్యాధి లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ రోగుల్లో అవగాహన కల్పిస్తూ పూర్తిస్థాయిలో షుగర్ వ్యాధిని అరికట్టేందుకు ఉచిత వైద్య శిబిరం ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఇలాంటి కార్యక్రమాలను కొన్నేళ్లుగా చేపడుతున్నట్లు తెలిపారు.షుగర్ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి రోజు పదివేల అడుగులు నడవాలని షుగర్ కంట్రోల్ కోసం మాత్రలు వేసుకోవాలని మితంగా తినడం అలవాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా ఎన్జీవోలు,50 డివిజన్లోని కార్పొరేటర్లు స్వచ్ఛంద సంఘాల వారు తమ ప్రాంతా ల్లో షుగర్ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే డాక్టర్ సురేంద్ర నెహ్రు ను సంప్రదిస్తే ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడమే కాకుండా షుగర్ పరీక్షలు కూడా చేయడం జరుగుతుందన్నారు.షుగర్ వ్యాధితో లేనిపోని ఇతర వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని షుగర్ వ్యాధిని నివారించేందుకు వీలైనంత తొందరలో ఆహార నియమాలు పాటిస్తూ షుగర్ నివారణ




మాత్రలు వాడుతూ ప్రతిరోజు పదివేల అడుగులు నడవాలని దీంతో షుగర్ కంట్రోల్ అవుతుందని ఆయన అన్నారు ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరంలో మంగళవారం దాదాపు 200 మందికి ఉచిత షుగర్ పరీక్షలు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరం కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర నెహ్రూ హాస్పిటల్ స్టాఫ్ సదానందం,సిద్దు, సరిత,రాము,రవి,హాస్పిటల్ సిబ్బంది,ప్రైమస్ కంపెనీ వారు రవి,మధుబాబు,విజేందర్ లతోపాటు రోగులు పాల్గొన్నారు.ప్రతి మంగళవారం సురేంద్ర నెహ్రూ హాస్పిటల్ లో నిర్వహించే ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరాన్ని రోగులు ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ సురేంద్ర నెహ్రూ కోరారు.



# చీకోడ్‌లో జోరుగా గడప గడపకు కాంగ్రెస్



రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-07(అక్షరం న్యూస్)ముస్తా బాద్ మండలం చీకోడ్‌గ్రామంలో ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు.ఈ సందర్భంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కి అనూహ్య స్పందన వస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తొలి సంతకం గా రెండు లక్షల రుణమాఫీని రైతులకు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి రు. 2500 మద్దతు ధర కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక పథకాలను రూపొందించడం జరిగింద న్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి బి ఆర్ ఎస్ ప్రభుత్వాల హయాంలో నిత్యవసర ధరలు బాగా పెరిగాయని మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కరెడ్ల అమరేశ్వర్ రెడ్డి,కర్ణం జనార్దన్ రెడ్డి కరెడ్ల కొండల్ రెడ్డి,నారాయణ్ రెడ్డి,లక్ష్మ రెడ్డి,వొన్నజీ పెట్ హరీశ్ ,కరెడ్ల హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

-రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పీకే రామయ్య కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో 100మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతికై పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలు ఉచితంగా వైద్యం చేసుకున్నారని, ఫీజు రియంబర్స్ మెంట్ తో విద్యార్థులు చదువుకున్నారని అన్నారు. ఈ ప్రాంత శాసనసభ్యుడు ఈ ప్రాంత సమస్యలను గాలికి వదిలేసి దోపిడి పాలన చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే...

- కనమేని చక్రధర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-07, (అక్షరం న్యూస్):** బీజేపీ, బీ.ఆర్.ఎస్ పార్టీల వైఖరి విడదీయలేని సంబందంగా మారిన నేపథ్యంలో బీజేపీ పార్టీకి రాజీనామా చేయడం జరిగిందనీ, వారి విధానాలతో ఆ పార్టీలో ఇమడలేక రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి నిఖార్సయిన కాంగ్రెస్ వాదిగా సొంత గూటికి రావడంజరిగిందని కనమేని చక్రధర్ రెడ్డి మంగళవారం జిల్లా ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, సిరిసిల్లకు చెందిన కార్య కర్తలతో జిల్లా అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి పిలుపుమేరకు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బీ.ఆర్.ఎస్ బహుళ అంతస్తులకు అను మతులు ఇచ్చి రహదారులు సరిగా లేక రవాణా కష్టమవుతుందన్నారు.బీఆర్ఎస్ అవినీతిపరమైనదని మండిపడ్డారు. సొంత కార్యకర్తలని నమ్ముకున్నానని కేటీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఓట్లు వేసేది ప్రజలని, ప్రజలను నమ్మకోక కార్యకర్తలను నమ్ముకున్నానని అనడం వారి మాటలను ప్రజలు గమని స్తున్నారని అన్నారు. సొంత పార్టీ అయిన బీఆర్ఎస్ లో పార్టీ శ్రేణులు అసంతృప్తిగా ఉన్నారని వారంతా కాంగ్రెస్ పార్టీ, చేతి గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం మహేందర్ రెడ్డి గెలుపు కోసం మనమంతా కలిసికట్టుగా పనిచేసి ప్రజల చేత కాంగ్రెస్ కి ఓటు వేయించాలని పిలుపునిచ్చారు. గతంలో టిఆర్ఎస్ లో సొంతంగా ఖర్చు పెట్టి అహర్నిశలు కృషి చేసిన నాకు పార్టీలో గుర్తింపు లేదని,మోసం చేసారనిఅన్నారు. పార్టీని వీడి బీజేపీలోకి వస్తే బండి సంజయ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పదవి ఇచ్చారని అన్నారు. ఆ హోదాలో ఒక్కరోజు కూడా సిరిసిల్లలో సమావేశం ఏర్పటు చేయలేకపోయానని అన్నారు. ఒక సామాజిక కార్యకర్తగా గ్రామ, పట్టణ స్థాయిలో అనేక అభివృద్ధి పనులు చేసి ఉన్న నేను ప్రస్తుతం కాంగ్రెస్ బలోపేత దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో పార్టీ శ్రేణులు ఆహ్వానం మేరకు కాంగ్రెస్ లోకి రావడం జరిగిందన్నారు. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద కొనుగోలు చేయడం లేదని, ఒక వేల కొనుగోలు చేసిన నాలుగు కిలోలు తరుగుతీస్తూ మోసం చేస్తున్నారన్నారు. రైతుబంధు ప్రవేశపెట్టి ఉన్న, గతంలో ఉన్న సబ్సిడీలు ఎత్తి వేశారని అన్నారు. ఆ సబ్సిడీల రూపమే రైతు బంధు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు మరింత పెంచి రైతన్ననీ ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, యేల్లే లక్ష్మీ నారాయణ, మ్యాన ప్రసాద్ ముస్తాబాద్ మండలం సత్తు శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల్ కార్ శ్రీనివాస్, తంగళ్ళపల్లి మండలం రాజి రెడ్డి, మాజీ యూత్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, భూపాల్ రెడ్డి,ఎడ్ల బాల్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ వినూత్న ప్రచారం



**రాజన్న సిరిసిల్ల/ టౌన్/ నవంబర్- 7 (అక్షరం న్యూస్):**జిల్లా కేంద్రంలోని 13వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ జాగిరు శైలు- నేరెళ్ళ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వినూత్నంగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలోని దుకాణ సముదాయాలలో ప్రతి ఒక్కరిని కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దుకాణ యాజమానులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, సిరిసిల్లాను మరింత అభివృద్ధి చేసుకోవాలంటే మళ్లీ ఎమ్మెల్యేగా కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు.

## జిల్లా కేంద్రంలో దారి దోపిడీ



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్ నవంబర్- 7 (అక్షరం న్యూస్):**మాటు వేసి దొంగలు 4 లక్షలు నగదు ఎత్తుకెళ్లిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ 15వ వార్డ్ కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సిలుముల రాజనర్సు పట్టణంలోని ఆంధ్రా బ్యాంకులో 4 లక్షలు రూపాయలు డబ్బులు విత్ డ్రా చేసుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా నటరాజ్ థియేటర్ సమీపంలో లక్ష్మణ్ ఛాయ్ హొటల్ దగ్గర దొంగలు మాటువేసి దారి దోపిడీకి పాల్పడ్డారు. రాజనర్సు డబ్బులు డ్రా చేసుకొని వెళుతున్న వ్యక్తిని తోసిపడేసి డబ్బుల సంచి లాక్కొని నటరాజ్ థియేటర్ సంధిలో నుండి పరారైనట్లు స్థానికులు తెలిపారు.

## దళిత పొడు రైతులపై కేసులు ఎత్తివేసి హక్కు పత్రాలు ఇవ్వాలి

- ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/వీర్నపల్లి మండలం /నవంబర్ 07(అక్షరం న్యూస్):** అడవి పదిర గ్రామంలో 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా 9 మంది పోడు రైతులపై గత సంవత్సరం కేసులు నమోదు కాగా మంగళవారం సిరిసిల్ల కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ అడవి పదిర గ్రామంలో 9 మంది పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని అన్నారు. పోడు రైతులపై కేసులు ఎత్తివేస్తామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ పోడు రైతులను కోర్టుల చుట్టూ తిప్పించుకుంటున్నారని అన్నారు 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా పోడు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,పట్టాలు రాని గిరిజనులకు పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనేతరులకు పోడుపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అన్ని రాజకీయ పార్టీలు గిరిజనులతో పాటు గిరిజన ఇతరులకు పోడు భూములకు హక్కు పత్రలు ఇవ్వడానికి తమ తమ మేనిఫెస్టోలో అంశాన్ని పెట్టాలని అన్నారు పోడు రైతుల సమస్యలను విస్మరిస్తే పోడు రైతులు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు పోడు రైతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మద్దతు తెలియజేశారు కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జాలపల్లి మనోజ్ కుమార్, పోడు రైతులు పాల్గొన్నారు.

## బీఎస్పీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల యువకులు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 7 అక్షరం న్యూస్: బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారి సమక్షంలో పెద్దపల్లి స్వగృహం నందు నేడు ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కందుల ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో పూరెల్ల శ్రీనివాస్, కందులూరు శేఖర్, సన్నీ గౌడ్, కందుల సాక్షి , మారం అరవింద్, చెవుల వెంకటేష్, బిజిలి సాయి చరణ్, చెవుల శ్యామ్ పలువురు యువకులతో పాటు పెద్దపల్లి పట్టణంలోని ఎనిమిదో వార్డ్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ గారి ఆధ్వర్యంలో కుక్క స్వప్న, పిడుగు నిహారిక, చంద్రగిరి లత, జాతర్ల కరుణ, గసిగంటి సంధ్య, గార్లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, జిల్లా మహిళా కన్వీనర్ కూరేళ్ల స్వప్న గౌడ్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద మండల అధ్యక్షులు మారం సతీష్ యాదవ్ పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, రంజిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/నవంబర్07(అక్షరం న్యూస్):** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డిని ప్రకటించినందుకు వీర్నపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు అంతా సమన్వయంతో ఉంటూ మేనిఫెస్టోలో ఉన్న పథకాలన్నీటికి క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఓటర్లను అభ్యర్థించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికలవేళ అందరూ సమానత్వంతో పని చేసి తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం చేతి గుర్తు పైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి, మహిళ అధ్యక్షురాలు జోగుల మంజుల, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ల పల్లవి, మల్లేశం ,సీనియర్ నాయకులు కాంతయ్య ,రాజు, లక్ష్మణ్ ,చంద్రమౌళి నందగిరి శ్రీనివాస్ ,దితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆత్మగౌరవ సభకు తరలిన బిజెపి నాయకులు



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 07(అక్షరం న్యూస్):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే బిసిల ఆత్మగౌరవ సభకు కోహెడ మండలం నుండి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం నేతృత్వంలో బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఖమ్మం వేంకటేశం, పిల్లి నర్సయ్య గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, బొమ్మగాని శివకుమార్ గౌడ్,చేపూరి తిరుపతి,ఎర్రవెల్లి హరిదాస్,గాజుల వేంకటేశ్వర్లు,పెర్యాలసాగర్‌రావు,వేముల రమేష్, రామం చరాంచంద్రరెడ్డి, చిట్యాల లింగయ్య, నరాల శ్రీకాంత్,ఎదులపురం రాజు చారి, బండ సుమన్ యాదవ్, తలూధాకర్, కరివేద అఖిల్ రెడ్డి, ముంజ సాగర్ గౌడ్,పుల్లూరి నవీన్‌చారి,రేవోజు రమేష్‌చారి తరలి వెళ్లారు.

# మీ ఆశీర్వాదాలతో నామినేషన్ వేస్తున్న ..

**- దీవించి గెలిపించండి**
**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 7 అక్షరం న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష నేడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అంతకుముందు మీడియా మిత్రులతో మాట్లాడుతూ బీఎస్పి జాతీయ అధ్యక్షురాలు బెహెంజి కుమారి మాయావతి గారి ఆశీస్సులతో, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి అండదండలతో పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల ఆశీర్వాదం తీసుకుంటూ వారిచ్చిన దీవెనలతో నేడు ఎమ్మెల్యే నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం, పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డి కుటుంబ పాలన పోవాలన్న, అగ్రవర్ణాల ఆధిపత్యం నుండి విముక్తి చెందాలన్నా ఈ ఆడబిడ్డను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే మనకు వచ్చే వాటాన్ని మన పెద్దపల్లికి తీసుకువచ్చి అభివృద్ధి అంటే ఏంటో నిరూపించుకుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రమిళ్ళ శారద, ఉపాధ్యక్షులు ఎండి అజీమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాచర్ల బబ్లు, అసెంబ్లీ మహిళకు కన్వీనర్ కుక్క కమల, పెద్దపల్లి మండలం మాజీ జెడ్పిటిసి ఈర్ల కొమరయ్య, పెద్దపల్లి మండల జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు పోతాని పురుషోత్తం, బొంకురి సురేందర్ సన్నీ భాగ్యలక్ష్మి, రాజం మహంతా కృష్ణ యాదవ్, కనుకుర్తి కార్తీక్, మాజీ కౌన్సిలర్ మరిపల్లి సతీష్, సిరవేణి స్వప్న, అసెంబ్లీ కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్...




**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ (అక్షరం న్యూస్):** హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ ఉపేందర్ తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తి,గొడ్డలి,పెద్ద కత్తి, పెట్రోల్ తో ఉన్న రెండు ప్లాస్టిక్ క్యాన్స్,గడ్డపార,.పార,తట్ట,రెండు మొబైల్ ఫోన్స్,మసి కల్గిన బ్లాంకెట్,రక్తపు మరకలు గల బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హత్యకు సంబంధించిన ఆయన వివరాలు వెల్లడించారు.

ఎ 1.లేచర్ల స్వప్న, భర్త: ప్రకాష్ రావు, 39 సంవత్సరాలు, కులం: వెల్మ, శివనగర్, సిరిసిల్ల.

ఎ 2. లేచర్ల ఉషా శ్రీ, తండ్రి : ప్రకాష్ రావు, 18 సంవత్సరాలు, కులం: వెల్మ, శివనగర్, సిరిసిల్లకు చెందినవారుగా తెలిపారు. సిరిసిల్ల పట్టణం శివ నగర్ చెందిన లేచర్ల ప్రకాష్ రావు తండ్రి: రామారావు అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి డబ్బులు విచ్చల విడిగిగా ఖర్చు చేస్తూ భార్య, బిడ్డలు ఆయన లేచర్ల స్వప్న, భర్త: ప్రకాష్ రావు, 39 సంవత్సరాలు, లేచర్ల ఉషా శ్రీ, తండ్రి : ప్రకాష్ రావు లను అక్రమ సంబందాలు పెట్టుకున్నారని రోజు ఇష్టం వచ్చినట్లు భూతులు తిడుతు, కొడుతుండేవాడని భరించలేక మనసులో పెట్టుకొని నిందితులు ప్రకాష్ ని ఎలాగైనా చంపాలని పథకం వేసుకొని పథకం ప్రకారం తేదీ 01-11-2023 నాడు ప్రకాష్ రాత్రి పడుకున్న తర్వాత అందాదా 12:00 గంటల తరువాత నిందితురాలు స్వప్న కూరగాయలు కోసే కత్తితోని ప్రకాష్ మెడ పై దాడి చేయగా మృతుని బిడ్డ అయిన లేచర్ల ఉషాశ్రీ దిండుతో ప్రకాష్ మొఖం మీద పెట్టి ఒత్తగా,ప్రకాష్ చనిపోయిన తర్వాత మృతుణ్ణి గొడ్డలితో ముక్కలు చేయడానికి ప్రయత్నించగా, ముక్కలు కాకపోవడంతో తెల్లవారి మరొక కత్తిని కొనుక్కొచ్చి అట్టి కత్తి తో కూడా నరికి ముక్కలు చేయుటకు ప్రయత్నించినప్పటికి వారి వల్ల కాకపోవడంతో ఇంటిలోనే గుంతను తవ్వి శవాన్ని పాతిపెడదామని ఇంట్లోని గడ్డపార, పారా మరియు తట్ట సహాయంతో గుంతను త్రవ్వి దానిలో శవాన్ని ఉంచి ఇంటిలో ముందుగా తెప్పించుకొని పెట్టుకొన్న పెట్రోల్ పోసి శవాన్ని కాల్చగా శవం పూర్తిగా కాలిపోలేదు.

దానితో ఆ మరుసటి రోజు అనగా తేదీ 03-11-2023 నాడు స్వప్న తన తమ్ముని్న పిలిపించుకొని విషయం చెప్పి, తన తమ్మునితో మరలా పెట్రోల్ తెప్పించుకొని, మృతుని శవాన్ని కాల్చి ఎక్కడనైనా బూడిదని పడపోయాలని అనుకోని మృతుని శవం పై పెట్రోల్ పోసి నిప్పు అంటించగా ఒక్క సారిగా మంటలు లేచినందున అట్టి మంటలకు ఇల్లు కాలిపోతదని, చుట్టూ పక్కల వారికి విషయం తెలుస్తదని భయపడి మంటలను నీటితో మరియు చెద్దరి కప్పి ఆర్పీ వేసి దహన క్రియలు చేద్దామని అనుకోని, మరుసటి రోజు అనగా తేదీ 04-11-2023 నాడు తెల్లవారిజామున ఎ1 తన బాబాయిని పిలిపించుకొని విషయం అంతా చెప్పగా, అతను ఎ 1 కు మృతుడు నిద్రలో చనిపోయినాడని అందరికీ చెప్పి దహనం చేద్దామని సలహా ఇవ్వగా, అట్టి సలహా మేరకు దగ్గరి బంధువులకు చెప్పగా, కొద్ది మంది బంధువులు రాగానే పై నలుగురు వ్యక్తులు కలిసి అసలు విషయం ఎవరికి చెప్పకుండా హుటాహుటిగా వైకుంట రథములో ఎక్కించుకొని విద్యానగర్ లో గల వైకుంట దామము లోకి తీసుకు పోయి దహన క్రియలు చేసినారు. పిర్యాది అయిన మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కి మృతుని యొక్క దహన క్రియలు హుటాహుటిగా బందువులు ఎవరు రాకుండానే చేసినారని తెలువగా, ఫిర్యాది మృతుని ఇంటికి వెళ్ళి చూడగా ఇంటికి తాళం వేసి ఉండీ దుర్వాసన వచ్చినందున మరియు బందువులు ఎవరు రానందున మృతుని మరణములో అనుమానము ఉందని ఫిర్యాదు చేయగా సిర్సిల్ల ఇన్స్పెక్టర్ ఉపేందర్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా పై విషయాలు బయటపడినందున నిందితులు అరెస్టు చేసిన సమయంలో నిందితుల వద్దనుండి 1.కత్తి, 2.గొడ్డలి, 3.పెద్ద కత్తి, 4. పెట్రోల్ తో ఉన్న రెండు ప్లాస్టిక్ క్యాన్స్, 5.గడ్డపార, 6.పార, 7.తట్ట, 8.రెండు మొబైల్ ఫోన్స్, 9.మసి కల్గిన బ్లాంకెట్, మరియు 10.రక్తపు మరకలు గల బట్టలు మొదలగు వాటిని స్వాదీన పర్చుకొనైనది. అలాగే ఈ కేసులో నిందితులకు సహకరించిన మరో ఇద్దరు పరారీలో ఉన్నారని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో క్రైమ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణ,పద్మ ,గోపాల్ ఉన్నారు.

# కలిసి కట్టుగా ప్రచారం చేద్దాం...





**- రామన్నకు లక్ష మెజార్టీ సాధిద్దాం**
**- పోతుగల్‌లో బీఆర్ఎస్ సమావేశం**

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-07(అక్షరం న్యూస్):** కలిసి కట్టుగా గడప గడప కు ఎన్నికల ప్రచారం చేసి కేటీఆర్ కు లక్ష మెజార్టీ ఓట్ల సాధనలో భాగస్వామ్యం అవుదామని బీ ఆర్ ఎస్ శ్రేణులు కార్యకర్తలకు నాయకుల తో చర్చించారు. ముస్తా బాద్ మండలం పోతుగల్ గ్రామంలో వెన్నమానేని పూర్ణ చందర్ రావు నివాసంలో బీ ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి గడపగడపకు చేరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధించబోతుందని, ఈ సందర్భంగా కార్యకర్తలకు వచ్చిన నాయకులకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పలు సూచనలు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ను బలపరిచేందుకు, కేటీఆర్ గెలిపించేందుకు భారీ మెజారిటీ కై ప్రతి ఒక్కరూ సైనికుడిగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులే తన బలం..బలగం అని అన్నారని గుర్తు చేశారు.పోతుగల్ కార్యకర్తలే తనకు ఎల్లప్పుడూ వెన్నంటి నిలిచారని మంత్రి అనేక సభ లో గుర్తు చేస్తున్నాడని అన్నారు .పోతుగల్ గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించారని అన్నారు. ఒక్కో బీఆర్ఎస్ సైనికుడు 7 ఓట్లు వేయించినా ఓట్లు అన్ని కారు గుర్తుకే పడతాయని అన్నారు. గ్రౌండ్ లెవల్ బాగుందని, మెజారిటీ కోసమే తాపత్రయమని, కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న వారిని సైతం ఓట్లు అడిగి వేయించే ప్రయత్నం చేయాలని సూచించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక కేసీఆర్, ఒక కేటీఆర్ కావాలన్నారు. తెలంగాణ ప్రజలకు కరెంట్ కష్టాల బాధలు తొలగించింది కేసీఆరే అని ,. రైతుకు రైతు బంధు,రైతు బీమా, సాగునీరు, సకాలంలో ఎరువులు ఇచ్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతు బాంధవుడుగా నిలిచారని కొనియాడారు. నేడు తెలంగాణలో రైతులు తన పక్క పొలం రైతుతో దిగుబడిలో పోటీపడు తున్నారని అన్నారు. కేసీఆర్ సర్కార్ రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలు చూసి వ్యవసాయ రంగ నిపుణులు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని వారికి మంచి చేసే వారు ఎవరూ.. అధికారం కోసం మోసపు హామీలతో వచ్చే వారెవరో బాగా తెలుసన్నారు. కాబట్టి అందరం కలిసి కట్టుగా పనిచేసి ఎన్నికల ప్రచారం లో ముందుకు పోదాంని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేపాక బాల్ నర్సు, సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు , పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు , డాక్టర్ ఎర్రవేల్లి చంద్రశేఖర రావు , పోతుగల్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు అక్క రాజు శ్రీనివాస్ , కొమ్ము బాలయ్య ,యది మలేష్ , వెన్నమానేని చందు, ఎంపీటీసీ కొండని బాలకిషన్ , మాజీ సర్పంచ్ ద్యావతి పండరి , మండల బీసీ సెల్ అధ్యక్షులు గిస శంకర్ , కోలా కృష్ణ , బొల్లే హరి బాబు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ కొట్టి చరిత్ర సృష్టించబోతున్నాం

**- కాంగ్రెస్, బిజెపి పార్టీల అడ్రసులు గల్లంతు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :** పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి పరకాల చరిత్రను తిరగరాయబోతున్నామని అన్నాడు.మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15,16వ డివిజండ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించాడు.

ఏనాడు పరకాల నియోజకవర్గ ప్రజల కష్ట కాలంలో తోడు ఉండని నాయకులు వస్తున్నారు.సీజన్లో వచ్చే వలస పక్షిలా రేవూరి ఎన్నికలనగానే వస్తుండు..తనకంటూ ఒక తటస్థ నియోజకవర్గం లేదు. టెక్స్ టైల్ పార్క్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాము.గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 15,16 వ డివిజన్ పరిధిలోని పోతరాజు పల్లె,గొర్రెకుంట, కీర్తి నగర్,గరీబ్ నగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.చెల్లని రూపాయికి,తనకంటూ ఒక తటస్థ నియోజకవర్గం లేదని,నర్సంపేట నియోజకవర్గంలో తనను నమ్ముకున్న కార్యకర్తలను వదిలి వరంగల్ పచ్చిమకి వచ్చాడు అక్కడ ఎన్నికల పూర్తికాగానే మళ్ళీ అక్కడ కార్యకర్తలను వదిలేసి నేడు పరకాలకు వచ్చిండు..ఇక్కడ ఓడిపోయి మళ్ళీ పరకాల నుండి పారిపోతారాని అన్నాడు.నేను రాజకీయ జీవితంలోకి వచ్చాక పరకాల ప్రజలకు దూరంగా నేను ఎక్కడికి పారిపోలేదు.. కాలం ప్రకారం వచ్చే పక్షులు ఉంటాయని,మళ్ళీ కాలం తరువాత ఇంకో ప్రదేశానికి వెళ్తాయని,అలాంటి వలస పక్షి రేవూరి అని ఆయన మండిపడ్డాడు .నేను మీ కష్ట నష్టాల్లో మీకు తోడు ఉన్నానని తెలిపాడు .గతంలో గరీబ్ నగర్ వాసుల చిరకాల కోరిక పట్టాలు అందించడమని,మీ చిరకాల కోరికను నేను నెరవేర్చడమే కాకుండా మీ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసామని,మీరు ఎంత అభివృద్ధి జరిగిందో ఆలోచినాలని అన్నాడు .గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి లో నెంబర్ వన్ స్థానంలో మన డివిజన్ లు ఉన్నాయని అన్నాడు.సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అడబిడ్డలకు నెలకు రూ.3000 చొప్పున ఇచ్చే పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేయబోతున్నారని,దీంతో ఇంట్లో అత్తకు రూ.5000 పెన్షన్ , కొడలుకు రూ.3000 రాబోతున్నాయని,పొలం ఉన్నోళ్లకు రైతు భీమా ఇస్తున్నారని మరి ఏ ఆధారం,ఏమి లేనివారు పొలం లెనోళ్ళ సంగతి ఏంటి ఆలోచించారని,అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్, కేసీఆర్ బీమా అనే పథకం ప్రకటించాడు . రాష్ట్రంలో తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించబోతున్నామని అన్నాడు.నియోజకవర్గంకు టెక్స్ పార్క్ తీసుకువచ్చామని దాని ద్వారా ఎంతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నామని అన్నాడు .దేశంలోనే ముందజలో టెక్స్ టైల్ పార్క్ ఉందని అన్నాడు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఒక ప్రణాళికతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు.చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు చేరవెస్తున్నారు.అలాంటిది నేడు రాష్ట్రంలో దొంగల హడావిడి ఎక్కువైంది.వారికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది.60 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికలు రాగానే ఆరు గ్యారిటీలు అని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని వస్తున్నాడు .

నేడు తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచింది అంటే దాని వెనకాల కేసీఆర్ కృషి ఎంతో ఉంది.గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశాం..మళ్లీ కేసీఆర్ భరోసాలో ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము కేసీఆర్ కే ఉందన్నాడు. మీకోసం,మీ సంక్షేమం కోసం,యువత బంగారు భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తూ..మీకు ఎల్లవేళలా అండగా ఉండే బి.ఆర్.ఎస్.ప్రభుత్వాన్ని ఆదరించాలని,మూడోసారి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నాడు .ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,గ్రామస్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖులను కలిసిన సిపిఎం పార్టీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్...



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్):** ఖమ్మం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై నిరంతరం ఆందోళన చేస్తున్న ఖమ్మం అసెంబ్లీ సిపిఎం పార్టీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ గెలుపు కోరుతూ మంగళవారం నగరంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పుర ప్రముఖులు మేకుల బిక్షం ను కలిసి తమ పార్టీని గెలిపించాలని శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మి నర్సయ్య నీతి నిజాయితీ గా పని చేశారని వారి అడుగు జాడల్లో నడవటానికి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించినట్లు, రాబోయే కాలంలో కమ్యూనిస్టులు చట్ట సభల్లో వుండటం అవసరమని తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు అని, కానీ ప్రజా సమస్యలపై, కార్మిక సమస్యలపై పోరాటాలు చేసింది కేవలం సిపిఎం సిపిఎం పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు టి విష్ణు వర్ధన్, బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ది కోర్ కమిటీ అధ్యక్షులు దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో చేరిక



**దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 07(అక్షరం న్యూస్):** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేల్లాపూర్ రెండో వార్డ్ పరిధిలోని ది కోర్ కమిటీ అధ్యక్షులు దుబ్బాక బాబు, మరియు సభ్యులు బోట్ల రాజు, బోట్ల శ్రీనివాస్, లు కిసాన్ మోర్చా జిల్లా నాయకులు తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్తి మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలా చేరారు.ఈ కార్యక్రమంలా బోట్ల బాబు పలువురు ఉన్నారు.

## ములుగు (పజలు చూపుచేతి వైపు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 7 (అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ గంగారం మండలం జంగాలపల్లి తిరుమలగండి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఇంటింటా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ పథకాలను వంద రోజులలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది ఈ కార్యక్రమంలో గంగార మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెనక పురుషోత్తం జెడ్పిటిసి ఈసం రామ సురేష్ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు దానసరి సారయ్య ఎస్టీసెల్ అధ్యక్షులు భూక్యబాలు చైర్మన్ రవి తదితరులు గంగారం మండల యూత్ అధ్యక్షులు మూడిగ విజయ్ ఉపాధ్యక్షులు ఈసం అశోక్ (గ్రామ కమిటీ వాసం కోమల సాంబయ్య కంగాల శ్రీ ను బూత్ అధ్యక్షుడు కుంజ సారయ్య జెజ్జరి బుచ్చిరాములు ఈసం నరేష్ సురేష్ వజ్జ నరేష్ గంగారం మండల గంగారం మండల సోషల్ మీడియా జనగాం కృష్ణస్వామి అక్క పెల్లి సాంబయ్య గంగారం మండల కాంగ్రెస్ పార్టీ ఈకార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 7:**స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి మంగళవారం స్టేషన్ ఘనాపూర్ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. రెండు సెట్ల నామినేషన్ పత్రాలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,ఆర్డిఓ రామ్మూర్తికి ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి అందజేశారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రజల నిర్దేశించి మాట్లాడారు. ఈసారి స్టేషన్ ఘనాపూర్ గడ్డపై కాంగ్రెస్ ఎగరనుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## 9వ వార్డు ఆధ్యక్షుడిగా చింతల కుమార్, ఉపాధ్యక్షుడు బురాని మధు నియామకం



**దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 07. (అక్షరం న్యూస్):** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల కుమార్ ఉపాధ్యక్షుడు బురాని మధు కు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది...కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగరి రవి, దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్మెట ఏసు రెడ్డి, దుబ్బాక మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ బురాని శ్రీకాంత్, ఎస్సీ సేల్ ఉపాధ్యక్షుడు గట్టు శ్రీకాంత్,దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోదాము మిగులు పనులు వేగవంతం చేసి వారంలోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్):** ఇవిఎం గోదాము మిగులు పనులను వేగవంతం చేసి వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రూ. 2.78 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇవిఎం గౌడౌన్ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఇవిఎం గౌడౌన్ గ్రౌండ్, మొదటి అంతస్తుల్లో ఆర్‌సిసి ఫ్రేమ్ వర్కు, బ్రిక్, ప్లాస్టింగ్ పనులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లోరింగ్ పనులు, వాటర్, సానిటరీ, ఆఫీస్ రూమ్, టాయిలెట్స్‌లో డోర్స్ ఫిటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రౌండ్, ఫ్లస్టఫ్లోర్‌లో విద్యుత్, ఫ్లోరింగ్, కలరింగ్, స్టేయిర్‌కేస్ రైలింగ్, జి.ఐ రూఫింగ్ పనులు చేయాల్సి ఉందన్నారు. మొదటి అంతస్తులో పనులను పరిశీలించి, అన్ని కిటికీలు, వెంటిలేటర్లకు ఉంచిన ప్రదేశాలు మూసివేయాలన్నారు. భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గోడౌన్ ముందు, వాహనాల కదలికల మేరకు స్థలం ఉంచి, ప్రహరి గోడ ఏర్పాటుకు, అప్రోచ్ రోడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, రోడ్లు, భవనాల శాఖ ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు ఉన్నారు.

# నామినేషన్ కేంద్రం రిటర్నింగ్ ఆఫీస్ నుండి 100 మీటర్లలోపు ఆంక్షలు

**- ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ దృష్ట్యా వంద మీటర్ల నిబంధనతో అవస్తలు పడుతున్న ప్రజలు, షాప్స్ యజమానులు**

**- దుకాణాలు బంద్ , ప్రజలు ఎవరూ ఇటు వైపు రావద్దు అనే నిబందనతో షాప్స్ యాజమాన్యం,ప్రజలు అవస్తలు -కొసమెరుపు ఏమిటంటే అక్కడే వున్న వైన్స్ మాత్రం తెరిచే వుంటుంది . వైన్స్ ను బంద్ చేయమని ఏ అదికారులు అనట్లేదు .**



**చొప్పదండి /కరీంనగర్ ,నవంబర్ 07 (అక్షరం న్యూస్ ):** తెలంగాణా రాష్ట్రము లో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా జరిగే నామినేషన్ ధ్రుష్ట్యా ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ వేసే నామినేషన్ కేంద్రం రిటర్నింగ్ ఆఫీస్ కార్యాలయం నుండి 100 మీటర్ల వరకు పలు ఆంక్షలను ఎన్నికల కమీషన్ అదికారులు వీదించారు. ఈ ఆంక్షల ప్రకారం రిటర్నింగ్ ఆఫీస్ నుండి వంద మీటర్ల వరకు ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా అలాగే ఎటువంటి షాప్స్ ఓపెన్ చేయకుండా పలు నిభందనలు వీదించారు . ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి మధ్యానం 3 గంటల వరకు ఎటువంటి షాప్స్ ఓపెన్ చేయకుండా , అలాగే 100 మీటర్ల దూరం నుండి లోపలకి ఎవరు రాకుండా బారికేడ్ లను ఏర్పాటు చేసినారు . ఈయొక్క బారికేడ్ ల వద్ద ప్రజలు ఎవరూ లోపలికి రాకుండా బందోబస్తును ఏర్పాటు చేసినారు . రిటర్ణింగ్ ఆఫీస్ వద్ద నుండి నాలుగు దిక్కుల 100 మీటర్ల దూరంలో బారికేడ్ ల ను ఏర్పాటు చేసినారు. ముఖ్యంగా నామినేషన్ కేంద్రం సమీపంలో గల ప్రదాన రహదారి వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహిస్తున్నారు .

**అవస్థలు పడుతున్న ప్రజలు, షాప్స్ యజమానులు :** ఈయొక్క వంద మీటర్ల నిబందన వలన సామాన్య ప్రజలు అవస్థ పడుతున్నారు . అలాగే బారికేడ్ లను దాటి వెళ్ళకుండా ఇబ్బంది పడుతున్నారు . బస్ స్టేషన్ నుండి చొప్పదండి పట్టణంలోని నామినేషన్ కేంద్రం ముందటి నుండి తమ నివాసాలకు వెళ్ధామనుకునే సామాన్య ప్రజలు బారికేడల వద్ద పోలీసులు లోపలికి అనుమతించక పోవటం వలన నానా ఇబ్బందులు పడుతున్నారు . ముఖ్యం గా నామినేషన్ కేంద్రం సమీపం లోనే తహాశీల్దార్ కార్యాలయం, అలాగే ఎంపీడీవో కార్యాలయము , పోలీస్ స్టేషన్ , ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళే రొగులు , ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు . చొప్పదండి పట్టణం లోని ప్రజలు వివిద పనుల నిమిత్తము మున్సిపల్ కార్యాలయానికి ఈ నామినేషన్ కేంద్రం గుండా నే వెళుతుంటారు . పోలీసులు ఈ వైపు గుండా వెళ్లేందుకు అనుమతించక పోవటంతో నానా అవస్థలు పడుతున్నారు . ముఖ్యంగా షాప్స్ ని కూడా 15 రోజుల వరకు బంద్ చేయమనటంతో షాప్స్ మూసివేసి ఉండటం వలన గిరాకీ లేకపోవటం వలన ఈ నెలకు సంబందించిన షాప్స్ కిరాయిలు, కరెంటు బిల్లులు, వర్కర్ల జీతాలు చెల్లించలేక ఇబ్బంది పడే పరిస్తితి తయారు అయ్యింది . ఈ యొక్క నవంబర్ నెలలో దాదాపు 15 రోజులు ఎన్నికల నామినేషన్ ధృష్ట పోలీస్ అది కారులు , ఎన్నికల అదికారులు షాప్స్ ని బంద్ చేయమనటం తో షాప్స్ యజమానులు ఆర్ధికం గా ఇబ్బంది పడే పరిస్తితి ఎదురైంది . కావున ఇప్పటి కాయినా ఎన్నికల అడికారులు ఈయొక్క 100 మీటర్ల నిబందనను సడలించి షాప్స్ లలో జనం గుమీకూడకుండా వుండేలా షాప్స్ తెరిచేందుకు అవకాశం ఇవ్వాలని షాప్స్ యజమానులు కోరుతున్నారు . అలాగే ఆసుపత్రికి, ప్రభుత్వ కార్యాలయాలకి వెళ్ళే సామాన్య ప్రజలని పోలీసులు అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు .కోసమేరుపు ఏమిటంటే అక్కడే వున్న వైన్స్ షాప్ మాత్రం తెరిచే ఉంటుంది. వైన్స్ బంద్ చేయమని ఎవరూ అనట్లేదు. అలాగే అధికారులకి తెలిసిన షాప్స్, హోదా గల వారి షాప్స్ మాత్రం తెరిచి వున్నా కూడా చూసి చూడనట్లు అధికారులు వుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.





# గెలుపే లక్ష్యంగా యువకులు

వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రచారంలో దూసుకుపోతున్న కే.ఆర్ నాగరాజు



వరంగల్ జిల్లా /వర్ధన్నపేట /అక్షరం న్యూస్ :ఈ రోజు వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట మండలం ల్యాబర్థి గ్రామం లోని ఈరోజు రోడ్ షోలో భాగంగా ల్యాబార్తి గ్రామ యువకులు అందరూ ఘనంగా స్వాగతం పలికారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.ఆర్ నాగరాజు సీనియర్ నాయకులు డా.పెరుమండ్ల రామకృష్ణ ఆనంతరం వారితో పాదయాత్రలో పాలుగొని ఊరిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశాడు ఆనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించాడు ఆనంతరం ఊరిలోని సెంటర్లో అన్ని సమస్యలలు తెలుసుకొని రోడ్ షోలో నిర్వహించిన సభలో నాగరాజు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రజలందరు దిమ్మ వ్యక్తం చేశాడు. ల్యాబార్థి గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజి రెడ్డి ,సీనియర్ నాయకులు నారుకుడు వెంకటయ్య, జక్కీ శ్రీకాంత్ ,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సమస్యలను తీరుస్తా...

- పాదయాత్రలో రాణి రుద్రమ



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -7 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ పరిసరాల ప్రాంతాల్లో విజయవంతంగా 4వ రోజు సిరిసిల్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుంది. మంగళవారం రోజున నెహ్రూ నగర్ అంబా భవాని ఆలయం నుండి ప్రారంభం కాగా ముందుగా అంబా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం పాదయాత్ర చేపట్టారు. ప్రతి ఒక్కరిని కలిసి భారతీయ జనతా పార్టీ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి కేటీఆర్ ఇంతవరకు ఇక్కడ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ప్రజలు అంటున్నారని, 14సంవత్సరాలు సిరిసిల్లకు ఎమ్మెల్యేగా ఉంటూ కనీసం 14 రోజులు కూడా సిరిసిల్ల లో అందుబాటులో లేనటువంటి ఎమ్మెల్యే మాకు అవసరం లేదని ఇక్కడ ప్రజలు స్పష్టంగా ముక్తకంఠంతో చెబుతున్నారని తెలియజేశారు. ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి అండగా ఉన్నారని వారు మాట్లాడారు. పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్నటువంటి వారి కష్టాలు తెలుసుకొని భారతీయ జనతా పార్టీ పక్షాన వారికోసం కొట్లాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ కౌన్సిలర్లు గూడూరు భాస్కర్ నాగరాజు గౌడ్ , జిల్లా నాయకులు శీలం రాజు , అడేపు రవీందర్ కమలాకర్, మొగిలి రాజు ఇంజంపూరి మురళి,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్, కైలాష్, నరేష్, బిజేవైఏం జిల్లా కార్యదర్శి వంగ అనిల్ కుమార్,దుడం శివ,మహేశ్వరి అనిల్ తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను గెలిపించాలని ప్రచారం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 7/అక్షరం న్యూస్:**రామగుండం ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్న నే గెలిపించాలని కోరుతూ మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులిందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను వివరిస్తూ వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు.28వ డివిజన్లో ఇంటింటికి వాడవాడలా తిరుగుతూ అన్నా అంటే సహాయం అందించే మంచి మనసున్న ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిలా ఆదుకునే ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను భారీ మెజారిటీగా గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు దొమ్మేటి వాసు ఇంజపూరి పులేందర్ నేతృత్వంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.అందరికీ అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చే ఎమ్మెల్యే చంద్రన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రజలను కోరారు.టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందిస్తూ ఆసరా పింఛన్ అందిస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్నారని కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో 400కే సిలిండర్,తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం,సౌభాగ్య లక్ష్మి పేరిట రేషన్ కార్డు కలిగిన పేద వారికి 3 వేల ఆర్థిక సహాయం,ఆసరా పింఛన్ 2016 నుంచి 3016 కు పెంచడం ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి 15 లక్షలు పెంచడం ప్రభుత్వమే నాలుగు వేలు చెల్లించి కుటుంబానికి ఆర్థిక భరోసా కనిపించేందుకు జీవిత బీమా ఐదు లక్షలు కుటుంబానికి అందిస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయని ప్రజలందరూ మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రిని హ్యాట్రిక్ సీఎంగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్ అన్నను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పల్లెసారయ్య,కొండ సురేష్,మున్వర్,జక్కుల ప్రేమకు మార్,మేకల శ్రీనివాస్,.కొమ్ము ప్రసాద్,పొయ్యల మల్లిక్,దుర్గా ప్రసాద్,సాగేంద్రబాబు,పోయిల ర్,దొమ్మేటివాసు, వాఫిజ్, వడ్డిపల్లి క్రాంతి కుమార్,రాజు, సతీష్,చిప్ప కుర్తి రాజు,ఇరుగురాజు రవికుమార్,హరీష్‌రెడ్డి,కుమ్మారి అంజయ్య,వనపాకు విజయ్,సురేష్,క్వాదాసి రవి,మాష బత్తుల పవన్, బైరం దిరన్‌కొండం ప్రదీన్, కుమారి యువరాజ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అసంతృప్తి నాయుకులు



**మద్నూర్ / నవంబర్ 07 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కాంగ్రెస్ పార్టీ అదిష్టానం జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మి కాంత రావుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీకి పునర్ బలంతో పాటు కాంగ్రెస్ క్యాడర్ కు కొండంత బలం వచ్చింది . మంగళవారం రోజున బిచ్కుంద కేంద్రానికి చెందిన బి. ఆర్. ఎస్. పార్టీ అసంతృప్తి ముఖ్య నాయకులు మైనారిటీ సీనియర్ నాయకుడు పాషా సెట్ తన అనుచరులతో , అలాగే గిరిజన యువ నాయకుడు నౌషా నాయక్, స్థానిక సర్పం చ్ భర్త నూకల రాజు, మరియు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధం కావడం జరిగిందని పాషా సెట్ తెలిపారు. పాషా సెట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పై అసంతృప్తి తో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కమల్ కిషోర్ ఇంట్లో అసంతృప్తి నాయకులు కలిసి మాట్లాడం జరిగింది. తోట లక్ష్మి కాంత రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు వెస్కొని పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు.జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట కు భారీ మెజారిటీతో గెల్పించడం జరుగుతుందని తెలిపారు.

## బొల్లపల్లిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన కడియం శ్రీహరి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 7 :** కాంగ్రెస్ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లపల్లి కృష్ణ స్టేషన్ ఘనపూర్ టికెట్ రాకపోవడంతో గత కొద్దిరోజులుగా పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉండగా.మంగళవారం మండలంలోని కోమల్ల గ్రామంలోని బొల్లపల్లి కృష్ణ నివాసంలో స్టేషన్ ఘనాపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్ బోల్లపల్లి కృష్ణను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో క్రియాశీల పాత్ర పోషించాలని బొల్లపల్లి కృష్ణను కడియం కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్,నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, సర్పంచ్ మంజుల, నియోజకవర్గ మహిళా ఇన్చార్జి మడ్లపల్లి సునీత, నాయకులు నామాల బుచ్చయ్య, మేకల మురళి, సుల్తాన్ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోశాల గోమాతలకు గో గ్రాసం అందజేత

- శ్రీ గంప సిద్ధిరాములు ,సతీమణి సుజాత,

**మెదక్ బ్యూరో/ శివంపేట/ నవంబర్ 07 (అక్షరం న్యూస్):** శివంపేట మండలం దొంతి గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి గోశాల గోమాతలపై భక్తితో ప్రేమతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి శ్రీ గంప సిద్ధిరాములు ,సతీమణి సుజాత, తూప్రాన్ గ్రామస్తులు బియ్యము వ్యాపారం చేస్తూ మన గోమాతలకి గోగ్రాసము సమర్పిస్తారు అయితే ఈసారి ప్రత్యేకంగా 300 బండల్స్ గ్రాసం కట్టించి మన గోశాలకు పంపించారు. ఆ భగవంతుడు ఆ గోమాతలు వారిని వారి కుటుంబాన్ని సంరక్షించాలని మన కమిటీ ద్వారా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.

## ఏకోపాధ్యాయులకు శ్రీ శ్రీనివాస వస్త్రాలయం భవాని ప్రసాద్ దుస్తులు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 7:** వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న 16 ఏకోపాధ్యాయ పాతశాలలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కొల్లా శ్రీదేవి సారధ్యంలో దీపావళి పండుగ సందర్భంగా కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీ శ్రీనివాస వస్త్రాలయం అధినేత భవానీ ప్రసాద్ దుస్తులను అందజేశారు. వాటిని మంగళవారం నాడు వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయంలో ఏకోపాధ్యాయుల వర్గలో ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశలత జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు నూతన వస్త్రములను అందజేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభినందనలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సున్నం రాజేష్ కోరం రామారావు గోగికార్ రామలక్ష్మణ్ గొంది శోభన్ బాబు గొంది ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న శంకర్ నాయక్

-బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 7:** అధికార పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని వివిధ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టగా ప్రజలు హారతులతో స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారు. నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రచారంలో పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , గద్దె రవి , చిట్యాల జనార్ధన్, 21వ వార్డు కౌన్సిలర్, సలీం , షకీల్, స్థానిక ఇంచార్జ్ జానీ, నాయకులు ఆసీఫ్, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్, రాజ్ కుమార్, వివిధ వార్డుల ఇంఛార్జిలు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడియం గెలుపు కోసం కృషి చేయాలి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 7 :**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆదేశానుసారం మండల క్లస్టర్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి, జెడ్పిటిసి బొల్లం అజయ్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడుమారుజోడు రాంబాబు, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ. కడియం శ్రీహరిని బారీ మెజారిటీతో గెలిపిచుకునేందుకు ప్రతి కార్యకర్త ఎటువంటి విబేధాలు లేకుండా, అందరినీ సమన్వయం చేసుకుని ప్రచారం చేస్తూ ప్రతి ఓటర్ దగ్గరకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలు మరియు మరల అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాల గురించి వివరించాలని కోరారు. అదే విధంగా భారీ మెజార్టీ ఇచ్చి కడియం శ్రీహరిని గెలిపించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు లు, పార్టీ శ్రేణులు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమారు బీ.ఆర్.ఎస్ పార్టీలోకి చేరారు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:** మండల పరిధిలోమంగళవారం సాయంత్రం మా మిత్రుడు విజయ్ కుమారు కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగినది. కేటీఆర్ సమస్యలు మరియు మా పార్టీ అభ్యర్థి అల్లంపూర్ నియోజకవర్గం అభ్యర్థి గా విజయుడు మంత్రి కేటీఆర్ బి ఫారం అందజేయడం జరిగినది. మంగళవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో చల్ల వెంకట్రామిరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ కార్యకర్తలు సమక్షంలో పత్తి యుగంధర్ దేవర జయన్న ఉమేష్ గౌడు జొల్లబ్బాయి మరియు భద్రయ్య భారీ సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు

# నేడు నామినేషన్లు సమర్పించనున్న పొన్నం, వొడితల





- భారీగా తరలిరానున్న ఆయా పార్టీల నాయకులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 7 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ బుధవారం ఆయా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నామినేషన్ వేయనున్నారు. ముందుగా బి ఆర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ సింగపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని నామినేషన్ సమర్పించనున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి ర్యాలీగా హుస్నాబాద్ చేరుకొని నామినేషన్ సమర్పించనున్నారు.గతంలో కరీంనగర్ నుండి ఎంపీగా పోటీ చేసి గెలిచిన పొన్నం, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ 2014 - 2018 లో వరుసగా రెండుసార్లు గెలిచి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇరువురి నామినేషన్లకు నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దీంతో నేడు హుస్నాబాద్ పట్టణం కిక్కిరిసిపోయే పరిస్థితులు కనిపించనున్నాయి.

# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధుల నిర్వహణ

- ఈవిఎం యంత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా సిద్దం చేయాలి
- ఓటరు స్లిప్పుల పంపిణీ పై జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలి
- సి విజల్ యాప్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలి
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






**రాజన్న సిరిసిల్ల బ్యూరో 07, నవంబర్ 2023(అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారు లు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.

మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్,

ఎన్నికల ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమై న మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించా లని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశా లు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పు డు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకో వాలని , ఓటరు స్లిప్పుల పంపిణీ నామి నేషన్లు స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వ హించాలని అన్నారు.

గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ బి గంగయ్య , జిల్లా వ్యయ మానిటరింగ్ అధికారి రామ కృష్ణ, జిల్లా లేబర్ అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈ. డి వినోద్, డి.పి.ఆర్. ఓ మామిండ్ల దశరథం, ఎంసీసీ నోడల్ అధికారి జితేంద్ర ప్రసాద్, టెక్స్టైల్ శాఖ అధికారి ఏడి సాగర్, సి సెక్షన్ పర్యవేక్ష కులు శ్రీకాంత్, ఎన్నికల డిప్యూటీ తహసి ల్దార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేకేకు కాంగ్రెస్ పార్టీ టికెట్...

- సంబరాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 7 (అక్షరంన్యూస్):** గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డి ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఈ నెలలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని మరీ ముఖ్యంగా సిరిసిల్ల నియోజకవర్గంలో దొరల పాలనను చరమగీతం పాడి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ లక్ష్యంగా ప్రతి గ్రామంలో తెలంగాణ వాదాన్ని తీసుకపోయినా ప్రజానాయకుడు స్థానికుడైన కేకే మహేందర్ రెడ్డి గారికి పట్టం కట్టడానికి సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కంకణం కట్టుకున్నారని రాబోయే ఎన్నికల్లో కేటీఆర్ ని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



కార్యకర్తలు ప్రజలందరూ కార్యోన్ముఖులై మిగిలిన 26 రోజులు కంకణ బద్ధులై పని చేయాలని ప్రతి గడపకు తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరుశరాములు,జిల్లా కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్, బీసీసెల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యాదుల,అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్, గంభీరావుపేట పట్టణ శాఖ అధ్యక్షుడు పాపాగారి రాజు గౌడ్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు,కొక్కు రాజారాం,అంజా గౌడ్,తిరుపతి రెడ్డి,వెంకటేశం,దేసాపేట లచ్చయ్య,సంతోష్ గౌడ్, గంగాధర్ గౌడ్,శ్రీనివాస్,ఏడ బోయిన ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, రాజిరెడ్డి,కృష్ణమూర్తి కుమార్,రెడ్డి మైనారిటీ నాయకులు ఇక్బాల్,తాహిర్,అప్సర్,తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం..

- ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది..
- పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)**
**ఖమ్మం :** డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని... ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాలకు చెందిన వివిధపార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. కూసుమంచి మండలం యర్రగడ్డ తండా సర్పంచ్ జర్పుల అనసూర్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యర్రగడ్డ తండా గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరాయి. బోడియా తండా బాణోతు వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 100కుటుంబాలు చేరాయి. అదేవిధంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ అయితగాని రామ్ గోపాల్, జీళ్ల చెర్వు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ ముద్రబోయిన వెంకటనర్సయ్యతో పాటు మరికొన్ని కుటుంబాలు



జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గన్యా తండా నుంచి 20 కుటుంబాలు, మల్లేపల్లి గ్రామం నుంచి 20 కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు, 40వ డివిజన్ లో నివసిస్తున్న సుమారు 100కు పైగా ఒరిస్సాకు చెందిన మైనారిటీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ముత్యాల సురేష్, గుమ్మళ్ల శ్రీనివాస్, ఒరిస్సా మైనారిటీ అధ్యక్షులు షేక్ షెరుద్దీన్, మగుబన్ బాయ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పొంగులేటి సమక్షంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరితో పాటు మరికొంతమంది కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, జొన్నలగడ్డ రవి, జూకూరి గోపాలరావు వెంకట్ రెడ్డి, యడవల్లి రామిరెడ్డి, బొల్లం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ఖాదర్ బాబు, సెత్రం నాయక్, ఖలీం, బాణోతు రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ..

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 07/ అక్షరం న్యూస్ :** శంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకోవడంపై ప్రజల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి రాళ్ళగూడ రోడ్డు, తహశీల్దార్ కార్యాలయం రోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవకాశం కల్పించిందని దాన్ని సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలి అన్నారు.




సమాజంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని అన్నారు. ఓటు హక్కుపై అందరూ అవగాహన పెంచుకొని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమీషనర్ భోగేశ్వర్లు, శంషాబాద్ నగర దీపిక సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలిసి నడుద్దాం బి.ఆర్.ఎస్‌ను ఓడిద్దాం..

- సి.పి.ఐ సమావేశానికి హాజరై మద్దతు కోరిన పొంగులేటి..




**ఖమ్మం/తల్లాడ నవంబర్ 7 (అక్షరంన్యూస్)ఖమ్మం :** కాంగ్రెస్, సి.పి.ఐ పార్టీల నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీగా పేరొందిన కే.సి.ఆర్ ను, బి.ఆర్.ఎస్ ను ఓడిద్దామని మాజీ ఎం.పి. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపిలుపు నిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలలో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సి.పి.ఐ పాలేరు నియోజకవర్గ సమావేశం మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటిమాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని బి.ఆర్.ఎస్ ను తప్పక ఓడించాల్సిన పరిస్థితులలోకాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సి.పి.ఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీచేస్తున్న నేపద్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధనబలంతో ముందుకొస్తున్నాడని, దానిని ఎదరించి నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీచేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తొలుత తాను పోటీచేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. అదృష్ట వశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీచేయడం సంతోషకరమనిఐక్యతను చాటి మొత్తం జిల్లాలోని 10 స్థానాలలో గెలిచి సి.పి.ఐ, కాంగ్రెస్ సత్తాచాటాలని పొంగులేటి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, లేళ్ళ వెంకటరెడ్డి, సి.పి.ఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్దినేని కర్ణకుమార్,అజ్మీర రామ్మూర్తి, కర్నాటి బానుప్రసాద్, మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పాటు పడండి

- మునిసిపల్ చైర్మన్: కుడుముల సత్య నారాయణ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 7/అక్షరం న్యూస్:** కారు గుర్తుకు ఓటు వేసి ఎ ల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పాటుప డాలని ఎల్లారెడ్డి మునిసిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ అన్నారు మండల కేంద్రంలోని అడివి లింగాల గ్రామంలో మం గళవారం గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ పా ర్టీ మేనిఫెస్టోలోని అంశాలను గ్రామ ప్రజల కు వివరించారు. పనిచేసే ప్రభుత్వానికి ప ట్టం కట్టాలని తెలంగాణ రాష్ట్ర హ్యాట్రిక్ సి ఎం గా కేసీఆర్ ను గెలిపించి బంగారు తె లంగాణ రాష్ట్రం నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు నియో జకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్ కు అమూల్య మైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఉషా గౌడ్, సొసైటి ఛైర్మన్లు ఏగుల నర్సింలు, పటేల్ సాయిలు, సర్పంచులు ముద్గల రవీందర్, సంగమేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్యాలల రాములు రవీందర్ సుదర్శన్ దేవిదాస్, తదితరులు పాల్గొన్నారు.